క్లుప్తంగా

బాలథాక్రేకు ఘన నివాళి

బయ్యవరం(క్రోసూరు): మండలంలోని బయ్యవరం గ్రామంలో శివసేన రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలథాక్రే 97 జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చు వెంకటేశ్వరరావు, కె.బాల కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు కొస నాసత్యరాజ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పరిశీలన



రాజుపాలెం: మండలంలోని నెమలిపురి గ్రామ సచివాలయం-2 పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ సోమవారం వైద్య సేవలు నిర్వహించారు. డాక్టర్ వెంకటకృష్ణకుమార్ 46 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందించారు. వీరిలో 24 మందికి బీపీ మందులు, 19 మందికి షుగర్ బిల్లలు నెలకు సరిపడ అందించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. దీర్ఘ వ్యాధులు కలిగిన వారి ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్ జేశ్వని, ఏఎన్ఎం నాగమణి, రాజు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



ముప్పాళ్ళ: రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చింకావీరేంద్ర ఎంపికైనట్లు పాఠశాల పీడీ ఎస్.ఎం.సుభాని సోమవారం తెలిపారు. అండర్-17 విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వీరేంద్రను పాఠశాల బోధనా సిబ్బంది అభినందించారు. పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆటల పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం క్రీడా వస్తువులను అందిస్తూ ప్రోత్సహిస్తోందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.పార్వతి, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, సురేష్‌బాబు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాసరావులు అభినందించారు.

షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవీ కాలం పొడిగింపు

క్రోసూరు: బీసీ కార్పొరేషన్‌ల పదవీకాలం పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో.. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, క్రోసూరు గ్రామ ఉప సర్పంచ్ షేక్ మస్తాన్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డికి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే నంబూరు శంకరావులకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.

ఇద్దరు భార్యల మృతితో.. భర్త ఆత్మహత్య

క్రోసూరు: మండలంలోని 88 త్యాళ్లూరు గ్రామానికి చెందిన మాగంటి వెంకట సుబ్బారావు (35) అనే వ్యక్తి సోమవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పొలాల్లో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సీహెచ్ మణికృష్ణ వివరాల మేరకు.. వెంకటసుబ్బారావుకు రెండు వివాహాలు జరిగాయి. మొదటి భార్య ఏడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. రెండవ భార్య మల్లీశ్వరీ గత శనివారం సత్తెనపల్లి మండలం గోరంట్ల గ్రామంలో బావిలో పడి చనిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన వెంకట సుబ్బారావు.. పొలాల్లో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి మొదటి భార్యకు ఇద్దరు, రెండవ భార్యకు ఒక అబ్బాయి ఉన్నాడు. అతని తండ్రి మాగంటి గంగిరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రామాల్లో వందశాతం సీసీ రోడ్లు



బెల్లంకొండ: మండలంలోని అన్ని గ్రామాలలో నూరు శాతం సీసీ రోడ్లు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కృషి చేస్తున్నారని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మాచాయపాలెం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. సచివాలయానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20 లక్షలతో గ్రామంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మీబాయి, సర్పంచ్ రామనబోయిన ఆదిగోపాలరావు, గ్రామ నాయకులు లక్ష్మీనారాయణ, భూపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండెబోయిన శ్రీనివాసరావు, రాజు, ఏసోబు పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయి

గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు, తదితరులు

అమరావతి: ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించడానికి నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి లభిస్తున్న ప్రజాదరణ చూసి ప్రతి పక్షాలు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాయని పెదకూరపాడు శాసన సభ్యుడు నంబూరు శంకరరావు మండిపడ్డారు. సోమవారం అమరావతి 2వ సచివాలయ పరిధిలో మూడవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పాత మసీదు వీధి, శివగంగ వీధి, పల్లపు వీధిలో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరావతిని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతామన్నారు. మూడున్నరేళ్లలో రూ.32కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ సంక్షేమాభివృద్ధి పాలనకు ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు టీడీపీ నాయకులు రాజకీయలబ్ధి కోసం, తమ ఉనికి కాపాడుకునేందుకు చేస్తున్న నీచ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అమరావతి-2లో 350 గడపలను సందర్శించి, ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సీఎం జగనన్నను, తనను మరోసారి అశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఈడ్పుగంటి కరుణకుమారి, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ హష్మీ, పార్టీ మండలాధ్యక్షుడు మంగిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పాలపర్తి రాజేశ్వరి ఉప సర్పంచ్ నిమ్మా విజయసాగర్‌బాబు, నాయకులు నంబూరు బాబురావు, మంగిశెట్టి కోటేశ్వరరావు, అలా లక్ష్మీనారాయణ, నండూరి కరుణకుమార్, శివరామకృష్ణ, పి.రోశిబాబు, అళ్ల శ్రీనివాసరెడ్డి, భవిరిశెట్టి హనుమంతరావు, చిల్కా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికరంగా భోజనం అందించాలి

ఎంఈఓ ఒంగోలురాజు



మధ్యాహ్నభోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ ఒంగోలురాజు

నార్నెపాడు(ముప్పాళ్ళ): పాఠశాలలోని విద్యార్థులకు అందించే మధ్యాహ్నభోజనాన్ని రుచికరంగా, శుభ్రమైన వాతావరణంలో తయారు చేసి అందించాలని ఎంఈఓ ఒంగోలురాజు చెప్పారు. మండలంలోని నార్నెపాడు ఎంపీపీ పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలోని విద్యార్థుల హాజరును పరిశీలించారు. తరగతుల వారిగా వారి సామర్థ్యలను పరిశీలించారు. వెనుకబడిన వారికి ప్రత్యేక బోధన చేపట్టి వారి సామర్థ్యలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. మారిన మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం పాఠశాలలోనే తయారు చేసి అందిస్తున్నారా..లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్రోసూరు: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

అమరావతి: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టానికి కాల పరిమితిని పెంచి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసిందని కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎస్.రాజ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. 2013లో ఏర్పడిన ఈ చట్టం ద్వారా దళిత, గిరిజన వాడల అభివృద్ధి కొంతమేర జరిగిందన్నారు. ఈ ఏడాది జనవరి 23వ తేదీతో ఈ చట్టం కాల పరిమితి ముగియడంతో.. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందడానికి వారిపై ప్రేమతో సబ్ ప్లాన్ చట్ట కాల పరిమితిని మరో పదేళ్లు పొడిగించారని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి హయాంలో దళిత వాడలు మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీల తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు బి.సూరిబాబు, మొహిద్దీన్, వై.రవిబాబు, కె.వెంకటేశ్వరరావు, టి.సుబ్బారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

క్రోసూరు: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరో పదేళ్లు పొడిగించడంతో.. ఎంపీపీ పెరుమాళ్లపల్లి కోటయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి దాసు ఆధ్వర్యంలో సోమవారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్థానిక పీహెచ్‌సీ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేసేలా చట్టం చేయాలని.. దీంతో సబ్‌ప్లాన్ నిధులతో ఎస్సీ, ఎస్టీల సంక్షేమ, అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ జమీల, గ్రామ ఉప సర్పంచ్ షేక్ మస్తాన్, షేక్ గఫూర్, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, షేక్ అబ్దుల్ ఖాదర్, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, మేదర రోశయ్య, జెర్రిపోతూ దయరాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ పొడిగింపుపై హర్షం

అచ్చంపేట: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని మరో పదేళ్లు పొడగిస్తూ సీఎం జగన్‌మోహనరెడ్డి జీవో 7ను విడుదల చేయడంపై డీబీఆర్సీ (దళిత బహుజన రీసోర్స్ సెంటర్) జిల్లా కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల శాఖ ప్రతినిధులతో అచ్చంపేటలో సమావేశమయ్యారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి పరితపించే సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్సీ మండల శాఖ కన్వీనర్ సందెపోగు అశోక్, సభ్యులు కంభంపాటి కిరణ్, సందెపోగు గాంధి, పుసులూరు ఏడుకొండలు, కడియం నాగేశ్వరరావు, మేకల సురేష్ పాల్గొన్నారు.

చలో పల్నాడు పోస్టర్ల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

సత్తెనపల్లి: ఫిబ్రవరి 9 న జరిగే హలో బహుజన చలో పల్నాడు సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షురాలు గుజ్జర్లపూడి కస్తూరి కోరారు. పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కస్తూరి మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి బహుజన రాజ్యాధికార యాత్ర జరుగుతుందని ఫిబ్రవరి 9న యాత్ర పల్నాడు జిల్లాకు వస్తున్న సందర్భంగా నరసరావుపేట పట్టణంలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా బహుజన రాజ్యాధికార యాత్ర సభలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ బొక్కా సంగీతరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఉన్నటువంటి బహుజనలు, కాన్సీరాం అభిమానులు, బీఎస్పీ అభిమానులు, అంబేద్కర్ వాదులు, మహాత్మ జ్యోతిరావు పూలే అభిమానులు, ప్రతి ఒక్కరు యాత్రలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి అళ్ల రామకృష్ణ యాదవ్, పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ దుర్గి శ్రీనివాసరావు, అధ్యక్షులు బంక తిరపతయ్య ఉన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన ప్రభుత్వ భవనాలు

- రేపు ముగ్గురు మంత్రులతో ప్రారంభోత్సవం
- భారీ ర్యాలీతో స్వాగతం పలుకనున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పాథమిక ఆరోగ్య కేంద్రం, గురుకుల పాఠశాల భవనాలు

అచ్చంపేట: అత్యాధునికి సౌకర్యాలతో నిర్మించిన రెండు ప్రభుత్వ భవనాలను ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రులు విడుదల రజని, అంబటి రాంబాబు, మేరుగ నాగార్జునతో పాటు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి బుధవారం అచ్చంపేటకు రానున్నారు. ఈ మేరకు వివరాలను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీ భాయి సోమవారం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో మంత్రులకు భారీ బైక్ ర్యాలీతో వైఎస్సార్ సీపీ శ్రేణులు స్వాగతం పలుకనున్నాయి. అత్యాధునికి వైద్య సదుపాయాలతో రూ.2.05 కోట్ల వ్యయంతో 7 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. అందులో స్త్రీలకు ప్రసూతి వార్డు, చిన్న పిల్లల వార్డు, అత్యవసర చికిత్స విభాగం, ఓపీ, లేబొరేటరీ విభాగాలు, 7 పడకలతో ప్రత్యేక వార్డు తదితర సదుపాయాలున్నాయి. ఈ భవనాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజని ప్రారంభించనున్నారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘింక సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ.1.85కోట్ల నాబార్డు నిధులతో 12 అదనపు తరగతుల భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుకు నాగార్జున ప్రారంభించనున్నారు. ప్రాథమిక కేంద్ర ఆవరణలో జరిగే భారీ బహిరంగ సభలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడతారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తారు. క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్ నుంచి సుమారు 10 కిలోమీటర్లు మేర 500 బైకులతో భారీ బైక్ ర్యాలితో స్వాగతం పలికేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఎంపీపీ, కన్వీనర్లు కోరారు.

ఆర్టీసీ డిపోకు డీజిల్ సరఫరాకు టెండర్ల ఆహ్వానం

సత్తెనపల్లి: పట్టణంలోని ఏపీఎస్ ఆర్టీసీ డిపోకు ప్రతిరోజు 3,500 మీటర్ల డీజిల్ సరఫరాకు ఆసక్తి గల వారు సత్తెనపల్లి ఆర్టీసీ డిపోలో నిర్వహించనున్న టెండర్లలో పాల్గొనవచ్చునని సత్తెనపల్లి ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ జీఎస్‌వీవీ కుమార్ సోమవారం తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో గల మేనేజర్ కార్యాలయంలో టెండర్ ఫారం తీసుకుని ఈనెల 23 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలోపు సీల్డ్ కవర్లు బాక్స్‌లో వేయాలన్నారు. అదేరోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత సీల్డ్ బాక్స్ ఓపెన్ చేసి లోకల్ రిటైల్ ప్రైస్ మీద ఎక్కువ డిస్కౌంట్ ఆఫర్ చేసిన వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సత్తెనపల్లి పరిసర ప్రాంతాల చుట్టు పక్కల ఉన్న పెట్రోల్ బంక్ ఓనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అమరావతి మ్యూజియం సందర్శన



పురావస్తు ప్రదర్శనశాలను సందర్శించిన చౌహాన్

అమరావతి: అమరావతిలోని పురావస్తుశాఖ మ్యూజియంను అల్ ఇండియా లా యూనివర్సిటీ చైర్మన్ పద్మశ్రీ చౌహాన్ సోమవారం సందర్శించారు. పురావస్తు ప్రదర్శన శాల, మహాస్థూపం, కొత్త మ్యూజియంలోని బుద్ధుని జీవిత విశేషాల తెలిపే శిల్పాలను ఆసక్తిగా తిలకించారు. అమరావతి చరిత్ర, బౌద్ధ మతం పరిఢవిల్లిన తీరును, ఆధ్యాత్మిక విశిష్టతను మ్యూజియం ఇన్‌చార్జి చినబాబు వివరించారు. చారిత్రక అనవాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని చౌహాన్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ శివరాంప్రసాద్, వైస్ చాన్సలర్ ఎస్ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

అమరావతి: అమరావతిలోని 2వ సచివాలయ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మాధురి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఇంటింటికీ తిరుగుతారని పేర్కొన్నారు. అలాగే.. పెదకూరపాడు మండలం ముస్సాపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే శంకరరావు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కృషి అభినందనీయం

సత్తెనపల్లి: దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కృషి అభినందనీయమని ఆల్ ఇండియా క్రిస్టియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫౌండర్, ప్రెసిడెంట్ తలతోటి పాల్ కుమార్ అన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం 2013లో తీసుకువచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ బడ్జెట్ చట్టం -2013 ఈనెల 23 తో ముగుస్తున్న విషయం తెలిసిందేనన్నారు. ఈ చట్టాన్ని మరింత కాలం పొడిగించాలని కోరుతూ గత కొంతకాలంగా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ వారు వివిధ ప్రభుత్వ అధికారులను, మంత్రులను, శాసనసభ్యులను, ఎమ్మెల్సీలను కలిసి వినతి పత్రాల రూపంలో, విషయం తెలిసిందేనన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ బడ్జెట్ -2013 చట్టం యొక్క కాల పరిమితిని మరొక పది సంవత్సరాలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్న సందర్భంగా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ వారి కృషిని అభినందించాల న్నారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఘన జీవామృతం తయారీపై అవగాహన



ఘన జీవామృతం తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

దొడ్లేరు(క్రోసూరు): మండలంలోని దొడ్లేరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం డివిజన్ ట్రైనీ సైదయ్య ఆధ్వర్యాన ఘన జీవామృతం తయారిపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. స్థానిక రైతు భరోసా కేంద్రం-1 వద్ద ఘన జీవామృతం తయారీని వివరించారు. 100 కిలోల ఆవుపేడ, రెండు కిలోల బెల్లం, రెండు కిలోల పప్పు పిండి, దోసెడు మట్టి, తగినంత ఆవు మూత్రం కలుపుకుని ముద్దలుగా చేసుకోవాలన్నారు. ఈ ముద్దలను ఆరు మాసాల పాటు నిల్వ చేసుకోవచ్చునని తెలిపారు. నాలుగైదు విడతలుగా పొడి చేసుకుని చల్లుకోవాలని వివరించారు. ఘన జీవామృతంతో భూమిలో సూక్ష్మ జీవులు బాగా పెరిగి భూమిని సారవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.అంజలి, వీఏఏ కమల, రైతులు పాల్గొన్నారు.

ధూళిపాళ్లలో రైతు నేస్తం కోల్డ్ స్టోరేజ్ ప్రారంభం



కోల్డ్‌స్టోరేజ్ మూడవ చాంబర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

సత్తెనపల్లి: రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం మెరుగైన సేవలు అందిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో రైతు నేస్తం పేరుతో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్‌ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రైతుల చెంతకే సేవలందిస్తూ రైతు ప్రభుత్వంగా పేరు గాంచిందన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యవసాయానికి అవసరమయ్యే అన్ని రకాల సలహాలు, సూచనలు, ఎరువులు, పురుగు మందులు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు లబ్ది చేకూరాల ఆధునిక యంత్రాలు, వ్యవసాయ పరికరాలు తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. రైతులపై భారం పడకుండా గ్రూపులుగా ఏర్పాటు చేసి 50 శాతం సబ్సిడీపై అందిస్తుందన్నారు. అన్ని రకాలుగా ప్రభుత్వం విత్తనం నాటే రోజు నుంచి ఉత్పత్తులు విక్రయించే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మొదటి చాంబర్ ను ఆయన ప్రారంభించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మూడవ చాంబర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రైతులకు మంచి సేవలు అందించాలన్నారు. వ్యవసాయ క్షేత్రంగా వెలు గొందుతున్న పల్నాడు జిల్లాలో కోల్డ్ స్టోరేజ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రెండవ చాంబర్‌ను మాచర్ల టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు రాయపాటి పురుషోత్తమరావు, ది.ఆంధ్రాబ్యాంక్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ నల్లబోతు శివనారాయణ, నాయకులు బాసు లింగారెడ్డి, చిలుకా జయపాల్, నిర్వాహకులు మురుకుట్ల రాము, గోపీ ఉన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కి ఘన నివాళి



సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు

సత్తెనపల్లి: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యా సంస్థల అధినేత డాక్టర్ మక్కెన అచ్చయ్య సుభాష్ చంద్రబోస్ గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పుష్పాలంకరణ చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మక్కెన పద్మజ, ప్రిన్సిపల్ మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు నాగేంద్రబాబు, షఫీ, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

సత్తెనపల్లి: పరాక్రమమే ప్రాణంగా, దేశభక్తితో జీవితాంతం దేశంకోసం సాయుధపోరాటం చేసిన ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోసని విశ్రాంత ఉపాధ్యాయుడు జేపీఎస్ శాస్త్రి అన్నారు. స్వామి వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా తరగతిలో, గాంధీచౌక్ వద్ద జరిగిన నేతాజీ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జేపీఎస్ శాస్త్రీ మాట్లాడుతూ జర్మనీ, జపాన్లలో ఉన్న భారత యుద్ధబందీలను విడిపించుకుని ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైనిక సంస్థను స్థాపించి, ఆంగ్లేయులను గడగడలాడించిన వీరకిశోరమే నేతాజీ అన్నారు. మహిళా సైనికులతో ఝాన్సీ లక్ష్మీబాయి రెజిమెంట్ ఏర్పాటు చేసిన యుద్ధతంత్ర నిపుణుడని పేర్కొన్నారు. స్వామి వివేకానంద చైతన్య భారతి సభ్యులు, ఉపాధ్యాయులు వెంకటనారాయణ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జైహింద్, చలో ఢిల్లీ నినాదాలతో యువతలో దేశభక్తిని రగిలించారని పేర్కొన్నారు. అనంతరం గాంధీ చౌక్ లోని నేతాజీ విగ్రహానికి సంస్థ ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావుగారు పుష్పాలంకరణ నేతాజీ జీవిత విశేషాలను తెలిపారు. తేళ్ల వెంకటేశ్వరరావు ఆలపించిన దేశభక్తిగీతము అందరినీ అలరించినది. కార్యక్రమంలో చలువాది సత్యానారాయణ, బదరీ నారాయణ, రాంబాబు, దేవరశెట్టి రవికుమార్, ప్రభుదాసు, రంగారావు, లక్ష్మి, లక్ష్మయ్య, శ్రీనివాసరావు, భాను, చలువాది హరి, చలం, ఉష తదితర యోగ సాధకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో.......

'పరాక్రమ దివస్' నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గాంధీచౌక్ లోని గాంధీబొమ్మల వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహనికి బీజేపీ నాయకులు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, బీజేపీ సత్తెనపల్లి రూరల్ మండలం యువ మోర్చా అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరావు, బీజేపీ సీనియర్ నాయకులు గద్దం శివశంకరరావు, కుంచనపల్లి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

నేతాజీకి ఘన నివాళి

రాజుపాలెం: స్వతంత్ర్య సంగ్రామ సమయంలో బ్రిటీష్ పాలకులను మన దేశం నుంచి పారద్రోలేందుకు, వారిని ఎదుర్కొనేందుకు ఆజాద్ హింద్ ఫౌజ్ పేరిట ఏకంగా సైన్యాన్ని ఏర్పాటు చేసిన ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామస్వామి కొనియాడారు. నేతాజీ జయంతి సందర్భంగా మండలంలోని బ్రాహ్మణపల్లిలో గల నేతాజీ విగ్రహానికి గ్రామ పెద్దలు పూల మాలలు వేసి సోమవారం నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ నేతాజీ మరణం లేని అమరుడు అని, భారత్‌కు ఆయుధాలతో పోరాడడం తెలుసుని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తని కొనియాడారు. కార్యక్రమంలో బత్తుల గోవిందరాజులు, తోట వెంకటసుబ్బయ్య, గ్రంధి రమేష్, ఖాదర్ మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వాసవీ అమ్మవారు



సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

సత్తెనపల్లి: వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు పట్టణంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నెలచే ఆవుపాలు, జలా ల బోనాలతో అమ్మవారి గుడి నుంచి సంఘం గుడి వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళామణులు పెద్ద సంఖ్యలో హాజరై సామూహిక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆర్యవైశ్య చలివేంద్ర సంఘ అధ్యక్షుడు శింగరి మధుసూదన్‌రావు, గోశాల అధ్యక్షుడు మాడా నాగ రమేష్, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు అత్మకూరి వెంకట హరే రామ చెంచయ్య, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం సభ్యులు, ఏర్పాట్లను పర్య వేక్షించారు.

వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

నకరికల్లు: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణదినోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశిష్టమైన రోజు కావడంతో అర్చకులు తుంగతుర్తి విశ్వనాధశాస్త్రి ఆధ్వర్యంలో విశేషపూజలు చేశారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ పూజాధికాలు చేశారు.

నిష్పక్షపాతంగా సామాజిక తనిఖీ చేపట్టాలి



మాట్లుడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

అచ్చంపేట: ఉపాధి హామీ పథకం ద్వారా గతేడాది మండలంలో జరిగిన పనులపై నిష్పక్షపాతంగా సామాజిక తనిఖీలు చేపట్టాలని ఇన్‌చార్జి ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీ బృందాలతో జరిగిన కో-ఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా తనిఖీలు పారదర్శకంగా జరగాలన్నారు. అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని చెప్పారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఏఈ శేషప్పయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ నాగశ్రీనివాస్, స్టేట్ రీసోర్స్ పర్సన్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.